


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం 31 | జనవరి, 2026 | పేజీలు :06




# మేడారం జాతరలో భక్తుల కోలాహలం

## త్వరితగతిన దర్శనం,ఏర్పాట్లపై హర్షం

**ప్రజాపక్షం/మేడారం/తాడ్వాయి :** తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్కసారలమ్మ జాతరలో భక్తుల సందడి నెలకొంది. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఈ ఏడాది ప్రభుత్వం, అధికారులు చేసిన అత్యుత్తమ ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ఏళ్లతో పోలిస్తే ఈసారి దర్శనం చాలా వేగంగా జరుగుతోందని భక్తులు తెలిపారు. గతంలో 56 గంటలు పట్టే దర్శనం, ఈసారి కేవలం 2 గంటల్లోనే పూర్తవుతోందని మంచిర్యాల నుండి వచ్చిన భాను చందర్ దేవరకొండ దంపతులు పేర్కొన్నారు.

**మెరుగైన మౌలిక వసతులు:**

రోడ్ల విస్తరణ, రవాణా సౌకర్యాలు మరియు తాగునీటి ఏర్పాట్లు చాలా బాగున్నాయని భక్తులు కొనియాడారు. గోదావరిఖని నుండి వచ్చిన పుష్ప మాట్లాడుతూ, గతేడాది కంటే ఈ ఏడాది వసతులు ఎంతో బ్రహ్మాండంగా ఉన్నాయని తెలిపారు.ట్రాఫిక్ నియంత్రణ. భక్తుల క్యూ లైన్ల నిర్వహణలో పోలీస్ యంత్రాంగం అందిస్తున్న సహకారం అభినందనీయమని విజయవాడ నుండి వచ్చిన నిజాం మొహిద్దీన్ బృందం తెలిపింది.

**భారీగా గ్రామీణ భక్తుల రాక:**

కాగజ్‌నగర్, బురదగూడ వంటి మారుమూల గ్రామాల నుండి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. దాదాపు 50 మందితో కలిసి బస్సులో వచ్చిన భక్తులు, జాతరలో తమకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని సంతోషం వ్యక్తం చేశారు.సమ్మక్కసారలమ్మ తల్లులపై ఉన్న అచంచల విశ్వాసంతో ప్రతి రెండేళ్లకు ఒకసారి వస్తున్నామని, ఈసారి దర్శన ఏర్పాట్లు మరియు శుభ్రత విషయంలో తీసుకున్న జాగ్రత్తలు తమకు ఎంతో తృప్తినిచ్చాయని భక్తులు ముక్తకంఠంతో చాటుతున్నారు.



## కలెక్టర్‌కు బూత్ లెవల్ ఏజెంట్ల దరఖాస్తులు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక సర్వే–సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 244 బూత్‌లకు సంబంధించి బూత్ లెవెల్ ఏజెంట్ల దరఖాస్తులను పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి స్నేహ శబరీష్ ఐఏఎస్ కు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## జాతరలో పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** అమ్మవారిపేట జాతరలో మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో శ్రీనివాస టఫ్ గ్లాస్ షాప్ ఎదురుగా షేక్ ఫిరోజ్, కరీంనగర్ ,ఐస్క్రీమ్ వ్యాపారి యొక్క 15 వేల విలువగల తన ఫోన్ పోగొట్టుకోగా పోలీస్ కంట్రోల్ రూమ్ మైక్ అనౌన్స్మెంట్ ద్వారా గుర్తించి బి.దేవప్రసాద్ (స్పెషల్ పార్టీ)పోలీస్ కి ఫోన్ దొరకగా,పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద పి. కిషన్ ఇన్స్పెక్టర్ మడికొండ ఫోను ఫిరోజ్ కు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఫిరోజ్ అతని కుటుంబ సభ్యులు పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపినారు.

## గాంధీ హత్య నాటకీకరణ

**ప్రజాపక్షం/నడికూడ :**నడికూడ మండలం చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ హత్య విద్యార్థులచే పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ నాటకీకరణ చేయించారు.ప్రస్తుతం ఈ వీడియో వాట్సాప్ గ్రూప్ లలో వైరల్ అవుతున్నది.విద్యార్థుల ప్రదర్శన చాలా బాగుందని మహాత్మా గాంధీ హత్య ఏ విధంగా జరిగిందో కనులకు కట్టినట్లుగా చూపించారని నెటిజన్లు అంటున్నారు.ఈ నాటకీకరణలలో మహాత్మా గాంధీ గా నేహాల్ ఆనంద్, నాథూరామ్ గాడ్సే గా దయ్యాల వరుణ్ కుమార్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బొల్లెపల్లి ,ఏపూరు మధ్యలో రోడ్డు సౌకర్యం

**ప్రజాపక్షం/గూడూర;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బొల్లెపల్లి గ్రామం నుండి ఏపూరు గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించి శ్రీశ్రీ గబ్బిలాల మడుగు జాతరకు వచ్చే భక్తులకు రైతులకు పోలాల వద్దకు వెళ్లడానికి సౌకర్యాలు కల్పించాలని ఏపూర్ బొల్లెపల్లి సర్పంచ్‌లు వాంకుడోత్ మౌనిక దిలీప్‌నాయక్ బానోత్ మహేష్ లు కోరారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బోల్లెపల్లి సమీప గబ్బిలాల మడుగు జాతరలో వారు మాట్లాడారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు అందరూ గబ్బిలాల మడుగు జాతర దృష్టిలో పెట్టుకుని బ్రిడ్జి రోడ్డు సౌకర్యం కల్పించాలని వారు కోరారు.

# సమ్మక్క సారలమ్మ పిలుపే పాలనకూ ప్రశ్న...

**ప్రజాపక్షం/నెక్కొండ:**సమ్మక్క సారలమ్మ జాతర అనేది గిరిజన సాంప్రదాయం మాత్రమే కాదు...అది గ్రామీణ ప్రజల గుండె చప్పుడే. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహా జాతర పిలుపుకు వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ఊర్లు ఖాళీ అయ్యాయి. చిన్నా పెద్దా, ముసలి..ముతకా అనే తేడా లేకుండా ప్రజలంతా తల్లి సమ్మక్క సారలమ్మ దర్శనానికి బయలుదేరడంతో గ్రామాలు అప్రకటిత కర్ఫ్యూను తలపించేలా మారాయి. బస్సులు, లారీలు, ట్రాక్టర్లు, ఆటోలు, ట్రక్కులు వాహనం ఏదైనా గమ్యం ఒక్కటే మేడారం, రైతు, కూలీ, ఉద్యోగి, మహిళ, యువకుడు, ఎవరి జీవితంలో ఎన్ని సమస్యలున్నా, పాలనలో ఎంత నిర్లక్ష్యం ఎదురైనా సమ్మక్క సారలమ్మల మీద నమ్మకం మాత్రం చెక్కు చెదరలేదు. అదే నమ్మకంతో ఊళ్లకు తాళాలు వేసి తల్లి బాట పట్టారు. ఈ దృశ్యం ఒక విషయం స్పష్టం చేస్తోంది.



గ్రామీణ ప్రజలకు పాలనపై విశ్వాసం తగ్గినా, దేవతలపై నమ్మకం మాత్రం నిలిచే ఉంది. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో సమ్మక్క సారలమ్మలే గ్రామీణ ప్రజలకు ధైర్యం, ఆశగా మారారు. మేడారం జాతరలో వెల్లువెత్తిన భక్తుల ప్రవాహం గ్రామీణ ప్రజల జీవన వేదనకు, వారి విశ్వాస బలానికి నిదర్శనంగా నిలుస్తోంది.

## జనసంద్రంగా అగ్రంపహాడ్ సమ్మక్క - సారలమ్మ జాతర

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** మినీ మేడారంగా పేరుగాంచిన ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ గ్రామంలో కొలువైన సమ్మక్క–సారలమ్మ జాతర ఈసారి రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల ఎమ్మెల్యే కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి చొరవతో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ గురువారం ఐదు రౌండ్లు గాలిలో కాల్పులు జరిపి సమ్మక్కను గద్ద పైకి తీసుకురావడంతో లక్షలాదిమంది భక్తులు కోలాహలంగా ఆనందోత్సాహాల మధ్య జనసంద్రంగా మారింది.దీంతో సమ్మక్క సారలమ్మ తల్లి బిడ్డలను పైడిద్ద రాజు చౌడలమ్మ దేవతలను దర్శించుకుని మొక్కలు తీర్చుకుంటున్నారు. జనసంద్రంగా మారినటువంటి అగ్రం పహాడ్ జాతరలో ఎదురు కోళ్లు, కోడేల మొక్కలు, పిల్లల తలనీలాలు సమర్పించుకొని వన దేవతల కృపకు పాత్రులు అవ్వడానికి



అహల్లాడుతున్నారు. అనంతరం చక్కని వంటలతో పానీయాలు తీసుకుంటూ పిల్లాపాపలతో ఆనందోత్సవాల మధ్య సమ్మక్క జాతరలో గడుపుతున్నారు తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతూ మనదేవతలకు పునః దర్శనా ప్రాప్తి కల్పించమని కోరుకుంటూ తరలి పోతున్నారు.

# ప్రజావాణి కార్యక్రమం తాత్కాలిక రద్దు

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి తాత్కాలిక రద్దు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా యంత్రాంగం మొత్తం పురపాలక ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసునట్లు ఆయన పేర్కొన్నారు.



ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు.

**గుర్రంపేట మినీ జాతరలో వనదేవతలను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పూజలు**

భూపాలపల్లి మండల పరిధిలోని గుర్రంపేటలో నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్కసారలమ్మ మిని మేడారం జాతరను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజారులు ఆలయ సంప్రదాయం ప్రకారం మేళ తాళాలతో స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి బంగారం చెల్లించారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, పారిశుధ్యం, త్రాగునీరు, వైద్య సేవలు సమర్థవంతంగా అందించాలని సూచించారు. జాతరను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరి కృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసు, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్ తదితర అధికారులు, ఆలయ సిబ్బంది, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# దూడ పుట్టిన గంటలోపే జున్నుపాలు తాగించండి

### పశు వైద్యాధికారి రాము



**ప్రజాపక్షం/గూడూరు;** దూడ పుట్టిన గంటలోపు జున్ను పాలు పట్టించాలని గూడూరు మండల అయోధ్యపురం స్థానిక పశద్యాధికారి రాము అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని అయోధ్యపురం గ్రామంలో జిల్లా పశు గణన అభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిమిరం జరిగింది.ఈ శిబిరానికి స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ రాము పాల్గోని మాట్లాడుతూ పుట్టిన ప్రతి దూడకు ధనుర్వాతం రాకుండా టీటీ ఇంజీక్షన్స్ ఇయ్యాలని అన్నారు.దూడ పుట్టిన మూడవరోజు విటమిన్ ఏ ఇంజక్షన్ 2 ఏంఎల్ వేయించాలని రైతులు గేదలు ఆవులలో ఎద లక్షణాలు గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయించవలెనని సూచించారు.ఈసందర్భంగా పశుగణాభివృద్ధి సంస్థ సూపరైజర్ ఎండి జహంగీర్ మాట్లాడుతూ కేవలం ఆడ దూడలు పుట్టే సెక్స్ సాటర్డేసెమెన్ అందుబాటులో ఉందని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సందర్భంగా 59 పశువులకు రాగా 25 ఎదకు రాని పశువులకు చికిత్సలు చేయడం జరిగింది. 23 దూడలకు నట్టల నివారణ ఖనిజల లవణాలు మందులు రెండు గర్భకోశ వ్యాధులు 14 చూడి నిర్ధారణ ఏడు పశువులకు సాధారణ చికిత్సలు జరిపి ఉచింతంగా మందులు పంపిణి చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో గోపాల మిత్రలు సుధాకర్ ఎం సురేష్ పూల్‌సింగ్ పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీకి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నేడు వర్ధన్నపేట టౌన్ లోని మున్సిపల్ ఎన్నికల కార్యాలయంలో గాంధీజీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, పార్టీ శ్రేణులతో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ “సత్యం, అహింస, త్యాగం అనే విలువలతో దేశ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహనీయుడు మహాత్మా గాంధీ. ఆయన ఆలోచనలు నేటికీ కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, మొహమ్మద్ చోటే, అక్బర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

**కానిస్టేబుల్ అనిత భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ, వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సీత్యతండా కు చెందిన మహిళా కానిస్టేబుల్ రామావత్ అనిత ఆత్మహత్య చేసుకొని మరణించగా శుక్రవారం వారి నివాసానికి వెళ్లి ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు నివాళులు అర్పించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద ఘటన పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే నాగరాజు భరోసా ఇచ్చారు.వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, స్థానిక సర్పంచ్ నరేష్, మాజీ సర్పంచ్ హేమ్లా నాయక్, సర్పంచ్ లు చిటూరి శంకర్, గాడిపెల్లి మహేందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి




**ప్రజాపక్షం/నెక్కొండ:**యువజన సంఘాలే గ్రామాభివృద్ధికి పట్టుకొమ్మలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని స్థానిక అంబేద్కర్ భవనంలో ఎన్నికల పరిశీలకులు మాంకాల యాకాంబ్రం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాంకాల యాదగిరి మాట్లాడుతూ యువత అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని, రాజ్యాంగ హక్కులు విలువలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ సామాజిక చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులుగా మాంకాల మధుకర్, ఉపాధ్యక్షులుగా బాకీ సునీల్, ప్రధాన కార్యదర్శిగా మాంకాల రాజు, కోశాధికారిగా మాంకాల చంటిబాబు, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన మినీ మేడారం

జన సందోహంతో

సమ్మక్క, - సారలమ్మ జాతర

భక్తులతో గద్దెల వద్ద కోలాహలం



**ప్రజాపక్షం/భూపాలపల్లి/మొగుళ్లపల్లి :** మొగుళ్లపల్లి, ములకలపల్లి గ్రామాల మధ్య పెద్ద చిన్నవాగు సమీపంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర భక్తజన సందోహంతో గద్దెల ప్రాంగణం అంతా కిక్కిరిసిపోయింది. గిరిజన సాంప్రదాయాలతో పూజారులు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి రూపంగా సమ్మక్క సారలమ్మలను పూజలు చేసి గద్దలపై కొలువు తీర్చారు. ఈ మహా మినీ జాతర బుధవారం నుంచి శనివారం వరకు జరుగుతుందని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను చెల్లించుకుంటున్నారు. గద్దెల ప్రాంగణంలో శివసత్తుల పూనకాలు, కేకలతో మారుమోగుతోంది. భక్తులు దేవతలకు పసుపు కుంకుమలు, కొబ్బరికాయలు, బంగారంతో మొక్కులను చెల్లించుకుంటూ తమ కానుకలను హుండీలో వేస్తూ ఎదుర్కోలు జంతువులను బలి ఇస్తూ మొక్కులను చెల్లించుకుంటున్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతర స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ తహసీల్దార్ సునీత, ఎంపిడివో సురేందర్, ఎంపివో సుభాష్ చంద్రబోస్ జాతర ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ చదువు అన్నారెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగారావు, మొగుళ్లపల్లి సర్పంచ్‌లు సొట్ల విజయ రాఘవేందర్, శ్రీవాణి చర్యలు తీసుకుంటున్నారు. భక్తుల సౌకర్యం కోసం తాగునీటి వసతి స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు.

**సిసి కెమెరాల నిఘాలో మినీ మేడారం జాతర**

మొగుళ్లపల్లి, ములకలపల్లి గ్రామాల మధ్య జరుగుతున్న మినీ సమ్మక్క సారలమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిసి కెమెరాల నిఘాను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ బి.అశోక్ తెలిపారు. సమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. ఎస్ఐ సూచనల మేరకు జాతర కమిటీ ఆధ్వర్యంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని దీంతో జాతరలో దొంగతనాలు, ఎలాంటి ఘటనలు జరిగినా సిసి కెమెరాలతో అరికట్టవచ్చని తెలిపారు. అంతేకాకుండా ట్రాఫిక్ జామ్ కాకుండా వాహన స్థలాలను ఏర్పాటు చేశారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎస్ఐ అశోక్, పోలీస్ సిబ్బంది సేవలందించిన వారికి భక్తులు అభినందనలు తెలిపారు.

## ఎంపిడివో పూజలు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మండలంలోని మన్సాన్‌పల్లి గ్రామంలో వైభవంగా జరుగుతున్న మినీ సమ్మక్క సారలమ్మ జాతరను శుక్రవారం బచ్చన్నపేట ఎంపిడివో మమత బాయి సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గీస సందీప్‌తో కలిసి ఆమె అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు, భక్తుల కోలాహలం మధ్య జాతర ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీకాంత్, శ్రీశైలం, కిషన్ పాల్గొన్నారు.

## ములుగు 15వ వార్డుకు కౌన్సిలర్‌గా రేసోజు పద్మ నామినేషన్



**ప్రజాపక్షం/ములుగు టౌన్ :** నూతనంగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీ నుండి 15వ వార్డు కౌన్సిలర్‌గా ములుగు పట్టణానికి చెందిన వేణుగోపాలచారి శుక్రవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. ములుగు మున్సిపాలిటీ కార్యాలయంలో పద్మ వేణుగోపాలచారి బిసి మహిళలకు రిజర్వ్ కాబడిన 15వ వార్డు నుండి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం రేసోజు పద్మ వేణుగోపాల చారి మాట్లాడుతూ గత ఎన్నో దశాబ్దాలుగా 15వ వార్డు అభివృద్ధికి నోచుకోకుండా ఉండదని ఆమె తెలిపారు. ములుగు పట్టణంలోని 15వ వార్డు పరిధిలో పేరుకుపోయిన సిసి రోడ్ల నిర్మాణం, డ్రైయినేజీ నిర్మాణం, విద్యుత్ దీపాల ఏర్పాటు మంచినీటి కనెక్షన్ల ఏర్పాటు అందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి అందించడుతున్న వివిధ సంక్షేమ పథకాలను 15వ వార్డు పరిధిలోని అర్హులైన లబ్దిదారులందరికి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. విశ్వకర్మ కమ్యూనిటీకి చెందిన పద్మ వేణుగోపాలచారి కొత్తగా ఏర్పాటైన ములుగు మున్సిపాలిటీ నుండి ఎన్నికలలో పాల్గొనడానికి ఆసక్తికి కనబరుస్తూ నామినేషన్ వేయడంతో కుల బంధువుల్లో కొత్త ఉత్సాహం పుంజుకుంది. విశ్వకర్మ సామాజిక వర్గాల ఓట్లతో పాటు తమ ఇళ్ల సమీపంలో ఉంటున్న వివిధ వృత్తి కులస్తుల మద్దతుతో పద్మ గెలుపు కోసం బాటిల్ వేసుకుంటున్నారు. 15వ వార్డులో సుమారు 700 పైగా ఓటర్లు ఉండడంతో బిసి మహిళలకు ఈ స్థానం కేటాయించడంతో ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు రేసోజు పద్మ వేణుగోపాలచారి తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** మండలంలోని మండలగూడెం గ్రామ శివారులోని వాగు నుండి అదే గ్రామానికి చెందిన పర్శ రమేష్ తన ట్రాక్టర్ సహాయంతో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా శుక్రవారం పోలీసులు పట్టుకుని ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తున్న పర్శ రమేష్ అనే వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు.

## చదువులతో పాటు క్రీడలు కూడా అవసరమే..

మండల విద్యాధికారి బుచ్యానాయక్



**ప్రజాపక్షం/శివ్వంపేట:** చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమేనని ఎంఇఒ బుచ్యానాయక్ అన్నారు. మండలంలోని గోమారం పాఠశాల క్రీడా ప్రాంగణంలో శుక్రవారం తహసీల్దార్ కమలాద్రి, ఎంపిడిఒ వెంకటలక్ష్మమ్మ, ఎంపిఒ తిరుపతిరెడ్డి, ఎఎంసి మాజీ వైస్ ఛైర్మన్ మాధవరెడ్డి, సర్పంచ్ హైమావతి ఆంజనేయులతో కలసి ఆయన ప్రారంభించారు. శివ్వంపేట, దొంతి, పిల్లుట్ల, రత్నాపూర్ పాఠశాలల విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొనడం జరిగింది. క్రీడలలో వాలీబాల్ బాలుర విభాగంలో దొంతి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించగా, దొంతి పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. వాలీబాల్ బాలికల విభాగంలో గోమారం జడ్పి స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించగా, ఖోఖో బాలుర విభాగంలో శివ్వంపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానం, పిల్లుట్ల జడ్పి స్కూల్ విద్యార్థులు ద్వితీయస్థానాన్ని, ఖోఖో బాలిక విభాగంలో గోమారం పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానం, కొంతాన్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయస్థానాన్ని సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల జట్ల సబ్యులకు ఎంఇఒ బుచ్యానాయక్ చేతులమీదుగా బహుమతులను అందజేశారు.

## మహాత్మాగాంధీకి నివాళి



**ప్రజాపక్షం/జనగామ :** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జనగామలోని కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. టిపిసిసి సభ్యులు లకావత్ లక్ష్మి నారాయణ నాయక్ సారథ్యంలో చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ కంచె రాములు, ఆకుల లక్ష్మయ్య, ఉడుత రవి యాదవ్, మోర్తాల ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ తరుపున నామినేషన్ దాఖలు

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మున్సిపల్ 9వ వార్డుకు పోటీ చేస్తున్న జర్నలిస్ట్ మల్లేశం శుక్రవారం భారీ ర్యాలీతో నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. పట్టణంలోని దుర్గమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వార్డు ప్రజలతో కలిసి డప్పు చప్పుళ్లతో పెద్ద ఎత్తున ఊరేగింపుతో వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. బిఆర్ఎస్ తరుపున పోటీకి నామినేషన్ వేసినట్లు తెలిపారు. గతంలో తాను వార్డు సభ్యులకు అందుబాటులో ఉండి సేవచేశానని, సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉండి వారికి చేసేందుకే మరోసారి పోటీచేస్తున్నానని వార్డు ప్రజలు దీవించి బారీ మెజారిటితో గెలిపించాలని కోరారు.

## కాళేశ్వరానికి భక్తులు

**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయానికి శుక్రవారం మేడారం భక్తుల తాకిడి పెరిగింది. మేడారం జాతర సందర్భంగా స మ్మక్క సారక్కలను దర్శించుకున్న భక్తులు మేడారం నుండి తిరుగు ప్రయాణంలో కాళేశ్వరం ఆలయానికి చేరుకొని కాళేశ్వర ము క్తీశ్వర స్వామి వారిని దర్శించుకుంటున్నారు.

## భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న తొగుట పీఠాదీశ్వరులు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని శుక్రవారం ఉదయం తొగుల పీఠాధీశ్వరులు శ్రీ మాధవానంద సరస్వతి స్వామి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన స్వామికి ఆలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్‌కుమార్ రెడ్డి, మయూరి రామేశ్వర్‌రావు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్‌లు ఆలయ ఇఒ రామల సునీత, ఆలయ అర్చకులు శేషులు పూర్ణకుంభం, మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ మాధవానంద సరస్వతి స్వామివారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ స్నపన మండపంలో భక్తులకు తమ అనుగ్రహ భాషణం వివరించారు. తదుపరి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ రోజు శుక్రవారం కావడం, పుట్టంరెడ్డి దీప్తిరెడ్డి అమ్మవారికి బహుకరించిన సర్వాంగ వెండి కవచం, మంగళ్యాలు అమ్మవారికి అభిషేకం అనంతరం అలంకరింపజేయడం వలన అట్టి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుటకు తమకు రెండు కళ్లు సరిపోవట్లేదని భక్తులు తెలిపారు. అనంతరం దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, మయూరి రామేశ్వర్‌రావు, ఇఒ సునీత, దాతలు దీప్తిరెడ్డి, దేవస్థానం తరుపున శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదాలు అందజేశారు.

## రీ సర్వే పైలట్ ప్రాజెక్టుగా కొడవటూరు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా మండలంలోని కొడవటూరు గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, సర్వే అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొడవటూర్ గ్రామంలో రీ సర్వే పనులను అత్యంత పారదర్శకంగా, క్షుణ్ణంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటి తహసీల్దార్ శంకర్, ఎడి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మున్నావర్, సర్వేయర్ నర్మద, జూనియర్ అసిస్టెంట్ యాకన్న, జిపివో సూర్య ప్రకాశ్ పాల్గొన్నారు.

## గాంధీ మార్గం అనుసరణీయం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** నేడు ప్రపంచంలోని వివిధ దేశాల మధ్య ఘర్షణ పూరిత ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్న ఈ తరుణంలో మహాత్మాగాంధీ చూపిన శాంతి మార్గమే అనుసరణీయమని వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు రేపూరి శ్రీనివాస్ అన్నారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్యులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు బజ్జూరి సుధీర్, ఇమ్మడి అనీల్, దాంశెట్టి సోమన్న, శ్రవణ్‌కుమార్, దొడ్డ రాజ్‌కుమార్, బజ్జూరి మణి, బెలిదె హరిశంకర్, బజ్జూరి సంతోష్, బజ్జూరి రమేష్, పల్లా సుధాకర్, పట్టూరి శ్రీధర్, కొనిశెట్టి వెంకన్న, వేణు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండల కేంద్రంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసిన భక్తులకు వాసవి క్లబ్ జఫర్‌గడ్ శాఖ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. మండల కేంద్రంలో గత మూడు రోజులుగా సమ్మక్క సారలమ్మ జాతర కొనసాగుతున్నాయి. భక్తుల దాహార్తిని తీర్చేందుకు వాసవి క్లబ్ పిఎస్టి నేతలు శ్రీనివాస్, సుధీర్, అనిల్ మజ్జిగ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జఫర్‌గడ్ సర్పంచ్ మోహన్ రావు, సోమన్న, అశోక్, రామయ్య, మురళి, మణికాంత్, శ్రీధర్, వెంకన్న, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి

**ప్రజాపక్షం/పాపన్నపేట:**సత్యం, అహింస మార్గాలను బోధించిన జాతిపిత మహాత్మా గాంధీని ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు రాజేందర్ కుమార్ గుప్తా అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని పోడ్చాన్ పల్లిలో హనుమాన్ ఆలయ ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మ గాంధీ దేశ స్వతంత్రం కోసం పోరాడి ప్రాణాలర్పించిన రోజును అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య, మల్లేశం, మాటూరి మల్లేశం, బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకి:**జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా స్థానిక గాంధీ విగ్రాహానికి పూల మాలలు వేసి నివాలులర్పించారు.అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,అక్కరవేణి పోచయ్య,ఐలేని శ్రీనివాస్ రెడ్డి,బొనగం రమేష్,లింగాల శ్రీనివాస్,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి బిఆర్ఎస్‌లోకి

**ప్రజాపక్షం/రామాయంపేట:**మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆపార్టీకి చెందిన సీనియర్ నాయకులు చౌదరి సుప్రబాతరావు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి మాజీ మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. మున్సిపల్ ఎన్నికల్లో రామాయంపేట చైర్మెన్ పీఠం ఆశించిన ఆయనకు అధిష్టానం నుండి ఆమోదం లబించలేదు. దీంతో అసంతృప్తికి లోనైన సుప్రబాత్ రావు బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డిల అద్వర్యంలో శుక్రవారం హరీష్ రావు నివాసంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్బంగా మాజీ మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీని నమ్ముకొని వచ్చిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు బిఆర్ఎస్ కుటుంబం అండగా ఉంటుందని ఎవరూ అదైర్యపడాల్సిన అవసరంలేదని హరీష్‌రావు బరోసా కల్పించారు. సుప్రబాత్‌రావుతో పాటు ఆయన కుమారుడు చౌదరి పృథ్వీ, దోమకొండ యాదగిరి, దోమకొండ శ్రీనివాస్, మర్కు అజేష్, తాటిపల్లి రాంకీలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలోని లింగంపల్లి లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అదేశాల మేరకు లింగంపల్లి సర్పంచ్ అనంద్ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం కప్ విజేతలకు బహుమతులు ప్రదానం



**ప్రజాపక్షం/కౌడిపల్లి:**క్రీడలలో గెలుపు ఓటములు సహజమని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని కౌడిపల్లి గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ విద్యార్థులకు సూచించారు శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రం కృష్ణ గౌడ్ హాజరై ఎంపీడీవో శ్రీనివాస్ తహసిల్దార్ కృష్ణ, రైలాపూర్ మాజీ సర్పంచ్ కుర్మ శేకులు తో కలిసి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో రాణించాలన్నారు. మండల స్థాయి క్రీడా విజేతలు కబడ్డీ (మహిళా) ప్రథమ స్థానం భుజరంపేట్, ద్వితీయ స్థానం రాయిలాపూర్, వాలీబాల్ మహిళ విభాగంలో ప్రథమ స్థానం భుజరంపేట్, ద్వితీయ స్థానం వెల్మకన్న, వాలీబాల్ పురుష విభాగంలో ప్రథమ స్థానం రైలాపూర్, ద్వితీయ స్థానం కౌడిపల్లి, కోకో మహిళ విభాగంలో ప్రథమ స్థానం సలాబాత్‌పూర్, ద్వితీయ స్థానం వెల్మకన్న, కోకో పురుషుల విభాగంలో ప్రథమ స్థానం సలాబత్పూర్, ద్వితీయ స్థానం వెల్మకన్న నిలిచాయి. ఈ కార్యక్రమంలో పీడీలు విజయకృష్ణ, శేఖర్ పూర్ణచంద్, పిఈటిలు కృష్ణ , హాజీమ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు సిట్ నోటీసులకు నిరసనగా..



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయటాన్ని నిరసిస్తూ సిద్దిపేట నియోజకవర్గంలోని సిద్దిపేట అర్బన్.చిన్న కోడూరు, నంగునూరు,నారాయణరావుపేట, సిద్దిపేట రూరల్ మండలం కెసిఆర్ స్వగ్రామమైన చింతమడకలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బిఆర్ఎస్ శ్రేణులు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో రాస్తారోకోలు చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి, సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కెసిఆర్ స్వగ్రామమై చింతమడకలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాల చేపట్టి సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకలు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి హామీలు గాలికి వదిలేసి రాజకీయ కక్షతో తెలంగాణ తెచ్చిన నాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వడమంటే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపర్చటమే అని మండిపడ్డారు. ఆనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గంలోని బిఆర్ఎస్ ముఖ్యనేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దారి దోపిడీ కేసును ఛేదించిన జహీరాబాద్ పోలీసులు



**ప్రజాపక్షం/సంగారెడ్డి :**ఆదర్శ నగర్ కాలనీలో తేది జనవరి 22న ఆదివారం నాడు సాయంత్రం సుమారు 7.30 గంటల సమయంలో పర్యాది ఆదర్శనగర్ కాలనీ నివాసం గల తన ఇంటికి వెళ్తుండగా పల్సర్ బైక్ పైన వచ్చిన ఇద్దరు వ్యక్తులు కత్తితో బెదరించ ఆమె మెదలో ఉన్న రెండున్నర తులాల పుస్తేల తాడును దొంగిలించుకుని వెళ్లారని జహీరాబాద్ పట్టణ పోలీసు స్టేషన్ నందు దరఖాస్తు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ ఆదేశాను సారంగా జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్ ఆద్వర్యంలో ఇన్స్‌పెక్టర్ శివలింగం ,టౌన్ ఎస్ఐ వినయ్ కుమార్, ఐడి పార్టీ సిబ్బందితో కూడిన బృందాలను ఏర్పాటు చేసి కేసు చేధిచడానికి ముమ్మర తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా .జనవరి 30 శుక్రవారం నాడు ఉదయం అందాజా 7 గంటల సమయంలో జహీరాబాద్ పట్టణంలో అల్గోల్ చౌరస్తా వద్ద గల మెహెఫీల్ హోటల్ వద్ద ఎస్ఐ వినయ్ కుమార్ ఐడి పార్టీ సిబ్బందితో వాహన తనిఖీ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్ పైన సంగారెడ్డి వైపు నుండి వస్తూ పోలీసులను చూని పారిపోవడానికి ప్రయత్నంచగా వారిని పట్టుకొని విచారించగా ఆదర్శనగర్ కాలనీలో దారి దోపిడికి ప్పాడినతే తామేనని అంగీకరించారు. నిందుతుల నుండి 2.5 తులాల పుస్తేలా తాడు ,2 కత్తులు, 1 పల్సర్ బైక్ స్వాదీనం చేసుకొని జుడియల్ రిమాండుకు తరించడం జరిగింది. నిందుతులు, ఆయాజ్, తండ్రి అబేద్, (24) , మహ్మద్ నిజాం (31) అని తెలిపారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నుందు జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశానుసారంగాస్పెషల్ టీం ను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం సీసి టీవీల ఆధారంగ నిందితులను చేధించడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రజలు సిసి టీవీల ప్రాధాన్యతను గుర్తించి సిసిటీవి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కేసు చేధనలో కీలకంగావ్యవహరించిన ఇన్స్పెక్టర్ శివలింగం ,ఎస్ ఐ వినయ్‌కుమార్ ఐడి పార్టీ సిబ్బందిని అభినందించి రివార్డు లకు ప్రపోసల్ పంపించడం జరుగుతుందన్నారు.

## 10 పరీక్షలలో విద్యార్థులపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** వార్షిక పరీక్షల కోసం విద్యార్థులను సమర్థవంతంగా సిద్ధం చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధ్యాయులకు సూచించారు.నిజాంపేట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి ప్రత్యేక తరగతులను కలెక్టర్ పరిశీలించారు. వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచే లక్ష్యంతో, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి అదనపు తరగతులు నిర్వహించలని తెలిపారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ వల్ల నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుల బోధన శైలిని పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ వంటి ముఖ్యమైన సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పెట్టాలని ఆదేశించడం జరిగిందని అన్నారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు లేకుండా నామినేషన్ ప్రక్రియ పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**ప్రజాపక్షం/రామాయంపేట:**నామినేషన్ ధరఖాస్తుల్లో తప్పులు లేకుండా నింపాలని, నామినేషన్ ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రామాయంపేట మున్సిపాలిటి ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు ఎంపిడివో కార్యాలయంలో సాదారణ పరిశీలకులు రవికిరణ్‌తో కలిసి పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఎన్నికల సంఘం నిబందనలను తూచా తప్పకుండా అనుసరించి నామినేషన్ ప్రక్రియ కొనసాగాలన్నారు. నామినేషన్ పత్రాలతో పాటు జత చేసే జిరాక్స్ ప్రతులను సరిచూసి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మైపాల్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ దేవేందర్, తహశీల్దార్ రజనికుమారితో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## కొడకండ్ల కెనాల్ వద్ద... నీటి విడుదల పట్ల హర్షం

**ప్రజాపక్షం/గజ్వేల్:**గజ్వేల్ ప్రాంతంలో పంట పొలాలు ఎండిపోకుండా నీటిని విడుదల చేయడం పట్ల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సాగునీటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గురువారం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈఎన్సి శివ చరణ్ తేజ, సంబంధిత అధికారుల దృష్టికితేగా, శుక్రవారం కొడకండ్ల కెనాల్ వద్ద నీటి విడుదలకు ప్రభుత్వం ఆదేశాలిచ్చి వెంటనే నీటిని వదిలిపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని ఈ సందర్భంగా నర్సారెడ్డి స్పష్టం చేశారు. అయితే రబీ సాగు పూర్తయ్యే వరకు నీటిని వృధా చేయకుండా పంట పొలాలకు మాత్రమే వినియోగించుకోవాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.

## వనదేవతలను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/శివ్వంపేట:** మండలంలోని చిన్నగొట్టిముక్ల శివారులో అటవిప్రాంతంలో వెలసిన సమ్మక్క సారలమ్మలను కాంగ్రెస్ నాయకులు దర్శించుకున్నారు. అమ్మవారి చల్లని దీవెనలతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అమ్మవార్లను దర్శించుకున్నవారిలో జిల్లా గ్రంధాలయ ఛైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, సీనియర్ నాయకులు బండారి గంగాధర్, రాధాకృష్ణ, శ్రీశైలం, శ్రీనివాస్‌గౌడ్, నిర్వహకులు తదితరులు ఉన్నారు.

## ఇందూర్ కళాశాలలో క్యాంపస్ ఫేస్‌మెంట్ డ్రైవ్

### మహీంద్ర కంపనీకి 27మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక....

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:**సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన మహీంద్రా కంపనీ వారు బిటెక్ ఫైనలియర్ విద్యార్థులకు క్యాంపస్ ఫేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ ఫేస్‌మెంట్ డ్రైవ్‌లో ఇందూర్ కళాశాలకు చెందిన 164మంది విద్యార్థులు పాల్గొనగా,వారికి ఆనైన్ టెస్ట్,గ్రూప్ డిస్కషన్,హెచ్‌ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించగా 27 మంది విద్యార్థులు సంవత్సరానికి 3.5లక్షల జీతంతో మహీంద్రా కంపనీకి సెలెక్ట్ అయ్యారని,2026లో బిటెక్ పాసైన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ మేనేజర్ జానీ బేగం,ప్లేస్‌మెంట్ ఆఫీసర్ విశాల్,ప్రవీణ్, ప్రిన్సిపాల్ విపి రాజు,గోపికృష్ణ,బొడ్డు రఘు తదితరులు పాల్గొన్నారు.

# నలుగుతున్న నాల్గవ సింహం

శాంతి భద్రతలే వారి బాధ్యత* చట్టానికి చుట్టాలు ఎవరూ కాదు
* సంతోషం ఉన్నప్పటికి బాధ్యతలు పాటించాలి

**ప్రజాపక్షం/ములుగు:**మేడారం జాతరలో శాంతి భద్రతల బాధ్యత ములుగు జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆధ్వర్యంలో ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం జాతరకు దేశంలో చుట్టుప్రక్కల రాష్ట్రాల నుండి కూడా లక్షలాది మంది భక్తులు సమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు మేడారం చేరుకొని జంపన్న వాగులో పుణ్యస్నానాలు చేసి అక్కడి నుండి భక్తులు దాదాపు రెండు కిలో మీటర్లు కానీ నడకన సమ్మక్క సారలమ్మ వద్దకు చేరుకొని నిలువెత్తు బంగారం కానుకలను వేసి తిరుగు ప్రయాణం చేస్తారు. రక్షణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో వేలాది మంది పోలీస్ బందోబస్తు ప్రమాదాలు జరగకుండా కల్వపల్లి గ్రామం నార్లాపూర్, ఊరట్టం జిల్లాలో ఎక్కడా చూసిన పోలీస్ బందోబస్తు ఉంటూ వాహనాలకు ప్రయాణికులకు భక్తులకు ఇబ్బందులు జరగకుండా బాధ్యతగా ఉద్యోగం చేస్తూ నిద్ర అహర్నిశలు మాని తమ బాధ్యత మాదేనని ఆలోచనతో ప్రతి ఒక్క పోలీస్ బాధ్యతగా పనిచేసి మేడారం జాతరలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడడమే పోలీస్ బాధ్యత అని అందరికి తెలిసిన విషయమే



**శాంతి భద్రత పోలీస్ బాధ్యత..**

దాదాపు నెల రోజుల నుండి మేడారంలో ఎస్పి ఆధ్వర్యంలో వేలాది మంది పోలీసుల మధ్య భక్తులకు ఇబ్బందులు జరగకుండా శాంతి భద్రతలను పాటించి పోలీస్ అనే పదానికి పోలీసులు చాట్ చేస్తూ వారు బాధ్యత వహించారు. భక్తులు మాత్రం పోలీసులు ఉండడం వలన ఎలాంటి భయం లేకుండా బాధ్యతగా తల్లులకు మొక్కులు సమర్పించి కానుకలు హుండీలో వేస్తూ భక్తులు ప్రయాణం చేశారు. బాధ్యతగా ఉన్న పోలీసులు ఎలాంటి లోటు పాట్లు లేకుండా భక్తులను గద్దెల వద్దకు చేర్చారు. ఇదే శాంతి భద్రత అని చెప్పవచ్చు

**చట్టానికి చుట్టాలు ఎవరు కాదు...**

చట్టానికి చుట్టాలు ఎవరు కాదని శాంతి భద్రత పోలీస్ బాధ్యత ఎవరైనా మంచిదే బాధ్యతలు పాటించాల్సిందే అని బాధ్యతగా క్యూలైన్‌లో పోయి ప్రతి భక్తుడు సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవాల్సిందేనని పోలీసులకు తెలిసిన నిజం 2026 మేడారం జాతర శాంతిభద్రతగా చట్టానికి చుట్టాలు ఎవరు కాదని జిల్లా ఎస్పి మేడారం జాతరను విజయవంతం చేశారు.

**బాధ్యతలతో బిజి....**

మేడారం జాతరలో దాదాపు నెల రోజుల నుండి నలుగుతున్న నాలుగవ సింహం లాగా పోలీస్ అంటే బాధ్యతగా ఉండి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసేవాడే పోలీస్ అని అది నాలుగవ సింహం అని అందరికి తెలుసు అందువలన నలుగుతున్న పోలీస్‌గా పనిచేస్తూ బాధ్యతలు చేపట్టారు. సంతోషం ఉన్నప్పటికి బాధ్యత మాత్రం మర్చిపోకుండా బాధ్యతపరంగా ఉద్యోగాలు చేశారు. పూర్తయిన శాంతి భద్రతల సమ్మక్క సారక్క గద్దెకు చేరుకోవడంతో పోలీసులకు ఊపిరి వచ్చినట్లు అనిపించింది. అందువలన ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తూ సమ్మక్క సారలమ్మ కొలువు తీరడంతో సమ్మక్క చిలుకలగుట్ట వద్ద జిల్లా ఎస్పి గాలిలో ఫైర్ చేయడం సంతోషంగా ఉందని ఎస్పి రామ్‌నాథ్ కేకన్ అన్నారు.

## సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:**పొన్నాల గ్రామ పరిధిలోని ప్రధాన కూడళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిద్దిపేట త్రీటౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మి బాబు అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలో గ్రామ సర్పంచ్ అమ్ముల వెంకటయ్య ఆధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి త్రీటౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మి బాబు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంటి యజమానులు సిసి కెమెరాలు అమర్చుకునే విధంగా అవగాహన కల్పించాలని,గ్రామంలో స్థానికేతరులు అద్దెకు నివసిస్తే,ఇంటి యజమానులు వారి ఆధార్‌కార్డులను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. నిందితులను పట్టుకొని శిక్షించడానికి సిసికెమెరాలు,ఆధార్‌కార్డులు ఉపయోగపడుతాయన్నారు. గ్రామ సర్పంచ్ వెంకటయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ గ్రామ అభివృద్ధి కొరకు సహకరించాలని,గ్రామంలోని సమస్యలను గ్రామ ప్రజల సహకారంతో పరిష్కరిస్తానన్నారు. పోలీస్‌కన్వెన్షన్ హాల్,పెట్రోల్ బంక్‌లకు గ్రామ పంచాయతీ అసెస్మెంట్ చేసి పన్నులు వసూలు చేయాలని తీర్మానించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలలో అడ్మిషన్స్ పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నరేష్,ఎస్ఐ మల్లేశం,ఉపసర్పంచ్ సృజన సంపత్,మాజీ సర్పంచ్ తన్నీరు రేణుక శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి ఎద్దు యాదగిరి,మాజీ ఈజీఎస్ మెంబర్ బాలరంగం,మాజీ ఉపసర్పంచ్ కెకెరావు, గ్రామ నాయకులు శ్రావణ్,భాను,వార్డు సభ్యులు,ఎఇఒ మీరాబాయి,ప్రధానోపాధ్యాయులు ,అంగన్‌వాడి టీచ ర్స్,ఆశావర్కర్లు,ఇందిరమ్మ కమిటి మెంబ ర్లు,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు ,ప్రజలుపాల్గొన్నారు.

## ముగిసిన మున్సిపల్ నామినేషన్ల పర్వం....

**ప్రజాపక్షం/రామాయంపేట:**రామాయంపేట మున్సిపాలిటికి జరుగుతున్న ఎన్నికలకు నామినేషన్ల పర్వం శుక్రవారంతో ముగిసింది.భారీపోలీస్ బందోబస్తు మధ్య చేపట్టిన నామినేషన్ల ప్రక్రియ సజావుగా కొనసాగింది. 12వార్డులకు గాను మొత్తం 118 నామినేషన్లు దాఖలు కాగా 69 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు అధికారులు ప్రకటించారు. కాంగ్రేస్ పార్టీ నుండి 39 మంది, బిఆర్‌ఎస్ నుండి 31 మంది, బిజెపి నుండి 27 మంది, రిజిస్టర్డ్ పొలిటికల్ పార్టీ నుండి ఒకరు నామినేషన్ వేసినట్లు మున్సిపల్ కమీషనర్ దేవేందర్ తెలిపారు.

## గజ్వేల్ మున్సిపల్‌పై గులాబీ జెండా ఎగరవేస్తాం

ఎఫ్‌డిసి మాజీ చైర్మన్
వంటేరు ప్రతాప్ రెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్:**గజ్వేల్ మున్సిపల్ పై గులాబీ జండా ఎగరవేసి హ్యాట్రిక్ సాధిస్తామని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని గజ్వేల్, సంగుపల్లిలో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.గజ్వేల్ గడ్డ కెసిఆర్ అడ్డా కాగా, ఆయన హయాంలో జరిగిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బిజెపి పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని ఎద్దేవా చేశారు. పదేండ్ల కెసిఆర్ పాలనలో రూ వేల కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టగా, ఆ ఫలాలు ప్రస్తుతం పేదలకు చేరుతున్నట్లు తెలిపారు. విద్యా, వైద్యం, రవాణా, వ్యవసాయం, సాగునీటి రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి నిధులు వెచ్చించిన ఘనత కెసిఆర్ కు దక్కిందని గుర్తు చేశారు. అంతేకాకుండా రింగ్ రోడ్డు నిర్మాణం, ఎడ్యుకేషన్ హబ్, మహతి ఆడిటోరియం, సమీకృత భవన నిర్మాణం, వెజ్ నాన్ వెజ్ మార్కెట్, రైల్వే లైన్ ఏర్పాటు, పరిశ్రమల స్థాపన, బస్టాండ్ నిర్మాణం, వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయం ఏర్పాటుతోపాటు రైతు బీమా, కెసిఆర్ కిట్టు, ఉచిత విద్యుత్, పంట రుణ మాఫీ, వివిధ రకాల పెన్షన్లు తదితర అమలు చేయగా, గజ్వేల్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన వివిధ పథకాలను రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికలతో ప్రజలు బుద్ధి చెప్పనున్నట్లు వివరించారు.

## కెసిఆర్ ఒక వ్యక్తి కాదు.... కోట్లాది మంది ఆకాంక్షల రూపమైన ఒక మహాశక్తి

ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ,బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కెసిఆర్ ఒక వ్యక్తి కాదు.... కోట్లాది మంది ఆకాంక్షల రూపమైన ఒక మహాశక్తి అని సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అన్నారు. ఇటువంటి గొప్పవ్యక్తికి ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో సిట్ నోటీసులు ఇవ్వడంపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్రంగా మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ అని ఆయన ధ్వజమెత్తారు. సంగారెడ్డిలో మీడియాతో మాట్లాడిన ఆయన ప్రభుత్వం తనవైఫల్యాలను,కుంభకోణాలనుకప్పిపుచ్చుకవడానికే ఈ నోటీసుల నాటకానికి తెర లేపిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బావమరిది, సృజన్‌రెడ్డికి సంబంధించిన సింగరేణి బొగ్గు టెండర్ల కుంభకోణాన్ని బీఆర్ఎస్ నేతలు బయటపెట్టినందుకే ప్రభుత్వం ఇలాంటి వేధింపులకు తిగుతోందని చింతా ప్రభాకర్ విమర్శించారు. ఈ స్కామ్ పై ప్రశ్నించినందుకు హరీష్‌రావుకు ,కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. తెలంగాణ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన ఉద్యమ నేత కేసీఆర్ ఇలాంటి కేసులకు భయపడరని ఆయన ఒక వ్యక్తి కాదని, కోట్లాది మంది ఆకాంక్షల రూపమైన ఒక మహాశక్తి అని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలను మానుకోకపోతే సంగారెడ్డి, జిల్లా బీఆర్ఎస్ శ్రేణులు ,తెలంగాణ ప్రజలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చింతా ప్రభాకర్ హెచ్చరించారు. కేసీఆర్ కు తెలంగాణ సమాజం మొత్తం అండగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**ప్రజాపక్షం/రామాయంపేట:**మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల చివరిరోజు శుక్రవారం మెదక్ జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. నామినేషన్ల వద్ద ఎర్పాటు చేసిన బందోబస్తును పర్యవేక్షించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటిల్లో 75 వార్డులకు 150 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 21 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని అట్టి కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరింఆచరు. జిల్లా వ్యాప్తంగా 4 ఎస్ఎస్‌టి టీంలు, 4 ఎఫ్ఎస్‌టి టీంలు తనిఖీలు చేపడుతాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో సుమారు 5వందల మంది పోలీస్ సిబ్బందితో కటుట్దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఎవరైన ఎన్నికల సమయంలో కావాలని సమస్యలు సృష్టించేందుకు ప్రయత్నిస్తే వారిపై నాన్‌బెయిలెబుల్ కేసులో నమోదు చేస్తామని హెచ్చరించారు. డబ్బు మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో అధికారుల లిఖితపూర్వక హామీలు లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, మైక్ సెట్లు శబ్ద కాలుశ్యం కలిగించే పరికరాలు వినియోగించరాదని స్పష్టం చేశారు. 50వేల రూపాయల కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆదారాలు చూపించాలని లేకపోతే నగదును సీజ్ చేయడం జరుగుతుందన్నారు.సోషల్ మీడియా వేదికగా తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే సందేశాలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు సృషించే అవకాశం ఉన్నవారు, గతంలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడిషీటర్లను ముందుగానే గుర్తించి సుమారు 12వందల మందిని బైండోవర్ చేసినట్లు ఎస్పి తెలిపారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 6వ వార్డులో ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం


**ప్రజాపక్షం/గజ్వేల్:**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గాడిపల్లి నవ్యశ్రీ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. వార్డులోని ప్రతి గడపకూ వెళ్తూ, సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా గాడిపల్లి నవ్యశ్రీ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని అన్నారు. ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నవ్యశ్రీ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, వార్డు ఇంచార్జి సుఖేందర్ రెడ్డి, దాచారం సర్పంచ్ చెన్నారెడ్డి, జాకిర్, రాజేశ్వర్ రెడ్డి, సత్తయ్య, వినయ్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షీ-బాక్స్ పోర్టల్ తప్పనిసరి

**ప్రజాపక్షం/సంగారెడ్డి :**సంగారెడ్డి జిల్లాలోని అన్ని కార్యాలయాలు ,సంస్థలు, ప్రభుత్వ ,ప్రైవేట్ రంగాలకు చెందిన సంస్థల్లో లైగింక వేదింపుల నిరోదక చట్టం 2013 (పోష్ యాక్ట్) ప్రకారం తప్పనిసరిగా అంతర్గత పిర్యాదు కమిటీ ఇంటర్నల్ కమిటీ ఐసి) ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. అలాగే ఏర్పాటు చేసి ఐసి వివరాలను కేంద్ర మహిళా ,శిశు అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో షీబాక్స్ పోర్టల్ తప్పనిసరిగా ఆప్ లోడ్ చేయాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె. లలిత సూచించారు. https||shebbox wod gov in ic ఏర్పాటు చేయని ,ఐసి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. సంబందిత అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ,విద్యా సంస్థలు ప్రైవేట్ సంస్థలు పరిశ్రమలు వెంటనే అంతర్గత పిర్యాదు కమిటీని ఏర్పాటు చేసే పూర్తి వివరాలను She box పోర్టల్ నమోదు చేయాలని కోరారు. ఈ విషయాన్ని గమనించి తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులను,సంస్థల యాజమాన్యాలను తెలియజేశారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/పాపన్నపేట:**వైద్య సేవలోసిఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పాపన్నపేట కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో సర్పంచ్ సమక్షంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు.



పాపన్నపేట గ్రామానికి చెందిన బెస్త శివయ్య,సుంకరి అశోక్ లకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో పేద కుటుంబాలకు సిఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నాయకులు ఖలీమ్, కిష్టయ్య, సంగమేశ్వర్, సత్యగౌడ్, వల్లందేశి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ఖర్చులు వెల్లడించాలి

జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి.వీరా రెడ్డి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులంతా తమ ఎన్నికల ఖర్చుల వివరాలను తప్పనిసరిగా నిర్ణీత గడువులోగా సమర్పించాలని జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి.వీరా రెడ్డి తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.అభ్యర్థులకు ఎన్నికల వ్యయాలపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నిరంతరం పర్యవేక్షిస్తూ,అన్ని రకాల ఫారాలు,రిజిస్టర్లను సక్రమంగా పూరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు షుజావుద్దీన్,డీఈవో భోజన్న,డీసీఓ నర్సయ్య,అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల సమయస్ఫూర్తి బాలుడి ప్రాణాలు కాపాడిన వైనం



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఇంటి గొడవలతో మనస్థాపం చెంది ఆత్మహత్యకు యత్నించిన ఓ బాలుడిని నిర్మల్ పోలీసులు సకాలంలో స్పందించి ప్రాణాలతో కాపాడారు. ముప్కాల్ గ్రామానికి చెందిన 17 ఏళ్ల రామ్ చరణ్ అనే బాలుడు,తన కుటుంబంలో జరిగిన గొడవల వల్ల తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.ఈ క్రమంలో జీవితం పై విరక్తి చెంది.నిర్మల్ పట్టణంలోని కంచరోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేశాడు.ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యుత్ వేగంతో స్పందించారు.హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు,స్థానిక జాలర్ల సహాయంతో చెరువులోకి దూకి గాలింపు చేపట్టి బాలుడిని సురక్షితంగా బయటకు తీశారు.అనంతరం ఆ బాలుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి,ప్రాథమిక వైద్య సహాయం అందించి కౌన్సిలింగ్ ఇచ్చారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకోగా,బాలుడు ప్రస్తుతం క్షేమంగా ఉన్నాడని పోలీసులు తెలిపారు. అత్యంత చాకచక్యంగా వ్యవహరించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన టౌన్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన పోలీసులను జిల్లా ప్రజలు,పలువురు ప్రముఖులు ముంచెత్తుతున్నారు.

# సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాపక్షం / నస్పూర్ : రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సిబ్బంది కేటాయింపు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్ సహా బెల్లంపల్లి, చెన్నూర్, క్యాతనపల్లి, లక్షెట్టిపేట మున్సిపాలిటీల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్ అధికారులు (పిఒ), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఎపిఒ), ఇతర పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేసినట్లు వెల్లడించారు. మొత్తం పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందితో పాటు 20 శాతం అదనంగా రిజర్వ్ సిబ్బందిని కూడా రాండమైజేషన్ ద్వారా కేటాయించామని వివరించారు. ఎన్నికల విధులకు ఎంపికైన సిబ్బందికి త్వరలోనే శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ కె. హరిత



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి బోధనా తీరు, విద్యా ప్రమాణాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటంపై ప్రధానోపాధ్యాయుడిని అడిగి కారణాలు తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, బడికి రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారిని పాఠశాలకు రప్పించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి తరగతులు నిర్వహించాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం రుచికరంగా అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ నాణ్యమైన బోధన అందించాలని, పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించి వారిని మానసికంగా సిద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నామమాత్రంగా ఉపాధి సామాజిక తనిఖీ

రూ..37,411 రికవరీకి, ఫైనాల్టీ 3300 ఆదేశం

ప్రజాపక్షం/తానూర్ : మండలం కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై శుక్రవారం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు.డీఆర్డీఓ విజయలక్ష్మి ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో,2024 ఏప్రిల్ 1 నుండి 2025 మార్చి 31 వరకు మండలంలోని 32 గ్రామాల్లో జరిగిన పనుల నివేదికలను సామాజిక తనిఖీ బృందం సభ్యులు చదివి వినిపించారు .రూ.7 కోట్ల వ్యయం,లెక్కల్లో తేడాలు గడిచిన ఆర్థిక సంవత్సరంలో మండల వ్యాప్తంగా మొత్తం రూ.7 కోట్ల వ్యయంతో అవ్వగా,ఇందులో కూలీల వేతనాల కోసం మెటీరియల్(సామగ్రి)ఖర్చుల కోసం వెచ్చించారు.అయితే,క్షేత్రస్థాయిలో తనికీలు నిర్వహించినప్పుడు సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది.తనిఖీ బృందం సభ్యులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించగా పలు అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.పని ప్రదేశాల్లో కూలీల మస్టర్లపై అధికారులు రోల్‌కాల్ చేయకపోవడం,పనుల కొలతల్లో భారీగా వ్యత్యాసాలు ఉండటం,మస్టర్లలో కూలీల సంతకాలు,సరైన హాజరు లేకు న్నా వేతనాలు చెల్లించడం,హాజరు గణనలో తప్పులు మరి యు పని ప్రదేశాలు గుర్తింపులో తేడాలు,ఈ తప్పిదాలకు బాధ్యులుగా గుర్తించిన వారి నుండి మొత్తం రూ.37,411 రికవరీ,ఫైనాల్టీ రూ.23 వేలు,మొత్తం 60,411 రూపాయాలు జామ చేయాలని అధికారులు ఆదేశించారు.కోట్లలో ఖర్చు జరిగిన చోట కేవలం 37,411 రూపాయల రికవరీ చూపడంపై విమర్శలు వ్యక్త మవుతున్నాయి.ఎంపీడీవో లు శ్రీధర్,నసీరోద్దీన్,ఈజీఎస్ ఏపీఓ శివలింగయ్య,టీఏలు,ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు,ఎఫ్ఏలు,సామాజిక తనిఖీ బృందం సభ్యులు, ఉపాధి హామీ కూలిలు పాల్గొన్నారు.

# 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నిర్మల్ లో రైతు,కార్మిక సంఘాల పిలుపు..

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక,రైతు,సిఐటియు సంఘాలు పిలుపునిచ్చాయి.శుక్రవారం నిర్మల్ పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆయా సంఘాల నాయకులు విడుదల చేశారు.కేంద్ర విధానాలపై ధ్వజం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులకు తీవ్ర నష్టం చేకూర్చిందని విమర్శించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తూ,'వి బి జిరాంజీ' అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చి వ్యవసాయ కూలీల పొట్ట కొట్టాలని చూస్తోందని ఆరోపించారు.రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని,ప్రొఫెసర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయకుండా పేద ప్రజలను అన్యాయం చేస్తోందని వారు ధ్వజమెత్తారు.ప్రధాన డిమాండ్లు..రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయాలి.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి.కొత్తగా ప్రతిపాదించిన వి.బి.జిరాంజీ చట్టాన్ని రద్దు చేయాలి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగెల్లి నర్సయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాకూర్ తిరుపతి,జిల్లా ఉపాధ్యక్షుడు సుంచుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.తమ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఈ సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని వారు కోరారు.

## కుష్టు రహిత జిల్లాగా మార్చుదాం

డాక్టర్ అప్పల ప్రసాద్



ప్రజాపక్షం / మందమర్రి : జిల్లాను కుష్టు వ్యాధి రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అప్పల ప్రసాద్ కోరారు. మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ తో కలిసి ఆయన స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 13 వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియం లేపే అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని, ఇది వంశపారంపర్యం కాదని పేర్కొన్నారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు ఉంటే వెంటనే గుర్తించి చికిత్స పొందాలన్నారు. బాధితులను గుర్తించడంలో ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. అనంతరం కుష్టు నివారణపై సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రమేష్, మానస, అధికారులు వెంకటేశ్వర్, నాందేవ్, రాఘవయ్య, బుక్క వెంకటేశ్వర్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా పరిశీలకులు



ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ పట్టణం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని మున్సిపల్ ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు సుజా ఉద్దీన్ సందర్శించారు.ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రంలో నామినేషన్లు స్వీకరించే అధికారులతో,నామినేషన్ ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతుందో అని వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్,తహశీల్దార్ సుజాత,ఎంపీడీవో రమాకాంత్,సిఐ అజయ్ కుమార్,వివిధ శాఖల అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పంటల నూతన వంగడాలపై రబీంద్ర విద్యార్థులకు అవగాహన



ప్రజాపక్షం/ముధోల్: పంటల నూతన వంగడాలపై రబీంద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యవసాయ శాస్త్రవేత్త ఆకుల దినేష్ అవగాహన కల్పించారు.శుక్రవారం పాఠశాల విద్యార్థులు మండల కేంద్రంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. ఇందులో పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు.ఇందులో భాగంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు,చీడ పీడల నివారణ,అదేవిధంగా మృత్తిక క్రమక్షయం గురించి విద్యార్థులకు వివరించారు.ఆధునిక వ్యవసాయం పద్ధతులు ప్రతి ఒక్కరు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనినడ వివరించారు.రైతునుదేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసంవార్ సాయినాథ్,మాట్లాడుతూ రైతు శ్రమిస్తేనే అందరికి అన్నం దొరికేదని రైతును మించిన గొప్ప వారెవరు కాదని స్పష్టం చేశారు.రైతన్నను ప్రతి ఒక్కరూ గౌరవించాలిందేనన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి గంగాధర్,జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ రాజేందర్,మాధవి మేడం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.